# మీ ఊరి బిడ్డను మరోసారి ఆశీర్వదించండి

- **చేసిన పనులను ప్రజలకు తెలియజేయండి**
- **బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించండి**
- **ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**




కూకట్‌పల్లి డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 1 : కూకట్‌పల్లి ఊరిలో పుట్టిన బిడ్డనని.. ప్రజల కష్టాలపై అవగాహన ఉండబట్టే తొమ్మిదిన్నరేండ్ల కాలంలో ప్రజా సమస్యలన్నింటినీ పరిష్కరించానని మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్‌లో కూకట్‌పల్లి డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ బూత్‌స్థాయి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదేండ్ల క్రితం కాంగ్రెస్ పాలనలో కూకట్‌పల్లిలో తాగు నీరు లేక, కరెంటు కోతలతో ప్రజలంతా ఇబ్బందులు పడే వారని సీఎం కేసీఆర్ పాలనలో సమృద్ధిగా తాగునీరు, అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథతో 9 రిజర్వాయర్లను నిర్మించి పురాతన కాలంనాటి పైప్‌లైన్ వ్యవస్థలను ఆధునీకరించడం వల్ల తాగునీటి కష్టాలన్నీ తీరాయన్నారు. షాదీముబారక్, కల్యాణలక్ష్మీతో లక్షా నూటాపదహారు వేల రూపాయలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దన్నారు. నగరంలో ఇప్పటికే 60 వేల మందికి డబుల్ బెడ్రూమ్ ఇండ్లను మంజూరు చేశామని.. అర్హులందరికీ తప్పకుండా ఇండ్లను కేటాయిస్తామన్నారు.

**● మ్యానిఫెస్టోను ప్రజలకు చేర్చాలి..**

బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలను కోరారు. ఇంటింటికి వెళ్లాలని పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ రాబోయే ఐదేండ్లకు ప్రకటించిన సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, వాసుదేవరావు, బొట్టు విష్ణు, సంతోష్, ప్రభాకర్, అమ్రేశ్‌గౌడ్, అనితాశ్రీ పాల్, చైతన్య ఉన్నారు.

## బీఆర్‌ఎస్‌దే హ్యాట్రిక్ విజయం



కూకట్‌పల్లిలో బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సత్యనారాయణ తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 1 : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయంతో పాటు మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టడం ఖాయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కూకట్‌పల్లిలో బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీ గెలుపుకోసం నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ప్రతి ఇంటికెళ్లి బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిని వివరించాలని కారు గుర్తుకు ఓటేసేలా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రభాకర్, వాసుదేవరావు, బొట్టు విష్ణు తదితరులున్నారు.

## సుపరిపాలన బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 1 : తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాల సంక్షేమం, సుపరిపాలన బీఆర్‌ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ప్రజలంతా విశ్వసిస్తూ.. ఆయా పార్టీల నేతలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో కూకట్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీకి చెందిన తన్నీరు పద్మారావు, రాజ్‌కుమార్, కృష్ణలతో పాటు వందమంది నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాలానగర్, శ్రీశ్రీనగర్‌లకు చెందిన యూత్ కాంగ్రెస్‌ర మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రటరీ మురళీకృష్ణ, నర్సింగ్‌యాదవ్, కృష్ణయ్య, రిషి యాదవ్, విక్రమ్, భీంరావు తో పాటు యాభై మంది నేతలు బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ గెలుపుకోసం పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నేతలున్నారు.



ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మురళీకృష్ణ తదితరులు

## విద్యార్థులకు సర్వేకల్ క్యాన్సర్ వ్యాక్సిన్

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 1 : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు గర్భాశయ ముఖద్వార (సర్వేకల్ క్యాన్సర్) నివారించేందుకు ఉచితంగా వ్యాక్సిన్ వేసినట్లు వైద్యశాల యాజమాన్యం విక్రమ్‌దేవ్‌రావు, మీరారావు, అపర్ణారావు, ప్రశాంత్‌రెడ్డి లు తెలిపారు. బుధవారం రాందేవ్‌రావు వైద్యశాల ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీ 2వ రోడ్డులోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వ్యాక్సిన్‌ను పంపిణీ చేశారు. 9 నుంచి 15 సంవత్సరాల వయస్సులోపు ఆడ, మగ పిల్లలకు రెండు డోసులు, 15 నుంచి 45 సంవత్సరాల వయస్సు గలవారికి మూడు డోసుల వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల సర్వేకల్ క్యాన్సర్‌ను నివారించవచ్చన్నారు. రూ.4వేల విలువైన ఈ వ్యాక్సిన్ విద్యార్థులకు ఉచితంగా వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గైనకాలజీ ఛాయాదేవి, భవానీ, దివ్య, కల్పన లు ఉన్నారు.



సర్వేకల్ క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్ వేసిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో వైద్యశాల యాజమాన్యం, సిబ్బంది

## ఉచిత ఆయుర్వేద శిబిరంలో వైద్యసేవలు

అల్లాపూర్,నవంబర్1: ప్రభుత్వ ఆయుర్వేధ చికిత్సాలయం ఆద్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేషస్పందని ప్రముఖ సామాజిక కార్యర్త కళ్లెం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మోతీనగర్ పరిధి కళ్యాణ్‌నగర్ వెంచర్–3 పార్కులో ఆయుర్వేధ వైద్యశాల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో 200మందికి పరిక్షలు నిర్వహించి ముందులను అందజేశారు.దీర్ఘకాలిక మధుమేహం, కర్తపోటు, పక్షవాతం, కీళ్లనొప్పులు వంటి సమస్యలతో బాధపడుతున్న వాళ్లు ప్రత్యేక పరీక్షలు జరిపారు. కార్యక్రమంలో వెంచర్ సంక్షేమ సంఘం సభ్యులు ప్రభాకర్‌రావు, వీరేందర్‌రెడ్డి, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



ఉచిత ఆయుర్వేద శిబిరంలో వైద్యసేవలు అందిస్తున్న వైద్యులు

# కారు గుర్తుకే ఓటేద్దాం..

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 1 : అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మాధవరం కృష్ణారావును ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించుకుందామని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం కేపీహెచ్‌బీ కాలనీ 9వ ఫేజ్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కృష్ణారావు చేసిన అభివృద్ధి పనులను చూడాలని మరింత అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జనగాం సురేశ్ రెడ్డి, సాయిబాబా చౌదరి, సాయిశ్రీనివాస్, రాజేశ్‌రాయ్, కట్టా నరసింగరావు, పి.ఎల్.ప్రసాద్, మేకల మైకల్, మహిళా నేతలు, కాలనీవాసులున్నారు.

**● అభివృద్ధిని కొనసాగిద్దాం ..**

పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధి పనులను చూడాలని మరింత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కృష్ణారావును ఆశీర్వదించాలని కార్పొరేటర్ శిరీషాబాబూరావు అన్నారు. బుధవారం కేపీహెచ్‌బీ కాలనీ 1, 2వ ఫేజ్‌లలో బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా కృష్ణారావు గెలిచిన తర్వాతే కాలనీలు, బస్తీలలో ప్రజా సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్ చౌదరి, నాగరాజు, ఎట్టయ్య, వెంకట్రావు, పాతూరి గోపి, పవన్‌కుమార్, లక్ష్మీరాజ్యం, బండి సుధ తదితరులున్నారు.



పూల వ్యాపారిని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ నర్సింహయాదవ్

**● ఎమ్మెల్యే మాధవరం గెలుపు పక్కా**

బాలానగర్, నవంబర్ 1: కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం గెలుపు పక్కా అని ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట మెయిన్‌రోడ్డు, దుబాయ్‌గేట్ షేర్ గల్లీ, ఫాతీమ మసీద్, పార్క్‌విల్లాకాలనీలలో పాదయాత్ర చేసి ఇంటింటికి వెళ్లి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎమ్మెల్యే కృష్ణారావు ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌కు చేసిన అభివృద్ధి పనులను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్నారని తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృష్ణారావు వేలాది కోట్ల నిధులు వెచ్చించి అనేక అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్‌గౌడ్, మక్కల నర్సింగ్, సయ్యద్ ఎజాజ్, ఇర్ఫాన్, హరినాథ్, ఏనుగుల తిరుపతి, లలిత, అనురాధ, జహంగీర్, బుర్రి యాదగిరి, మట్టి శ్రీను, మహిళలు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ కాలనీ 9వ ఫేజ్‌లో కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారంలో కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు



కేపీహెచ్‌బీ కాలనీ 1, 2వ ఫేజ్‌లలో ఇంటింటికి ప్రచారంలో కార్పొరేటర్ శిరీషాబాబూరావు



కారు గుర్తుకే ఓటు వేయాలని కోరుతున్న బీఆర్‌ఎస్ నేతలు

**● బాలానగర్‌లో..**

అభివృద్ధిని కోరుకునే వారందరూ కారు గుర్తుకు ఓటు వేసి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బాలానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. బుధవారం డీఎస్‌కాలనీ, గౌడబస్తీ, డోరాస్తీ, సిక్ బస్తీ, అంబికాకాలనీ, కుమ్మరిబస్తీ, దాసరిబస్తీ, కోమటిబస్తీలలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**● బీఆర్‌ఎస్ గెలుపు పక్కా..**

మూసాపేట, నవంబర్1: కూకట్‌పల్లి గడ్డపై బీఆర్‌ఎస్ జెండా జయకేతనం ఎగురవేస్తోందని. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపును ఎవరూ ఆపలేరని మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ అన్నారు. కృష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బుధవారం జనతానగర్‌లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, నపారి చంద్రశేఖర్, జిల్లా గోపాల్, అయిలయ్య యాదవ్, ఇనుగంటి రాజు, రవిసింగ్, తుకారాం, విష్ణు, రాము, అరుణ్, జైరాజ్ పాల్గొన్నారు.



కుండలు చేస్తూ కుమ్మరిని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరిన కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి